సంపుటి 22 సంచిక 95 అక్టోబర్ 2016

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



## Vahini

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

## విషయ సూచిక


తొలి పలుకు – ప్రియ జూలూరు ........................................ 3

అధ్యక్ష పలుకు – శ్రీనివాస రావు కూచి ........................................ 4


### కథలు


కర్ణాటక సంగీతం – వాగ్గేయకారులు – గిరిధర్ తిరుమలై ........................................ 6

వినాయక విగ్రహాలు ........................................ 9

నూతన కార్యవర్గ సభ్యులు ........................................ 11

క్యాలెండర్ ........................................ 15


### రాజ భాష


సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల........................................ 13


సెప్టెంబర్ నెల ప్రత్యేక దినములు

2 గాంధీ జయంతి     11 విజయ దశమి     29 నరక చతుర్దశి     30 దీపావళి

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, ప్రియ జూలూరుని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some feely available content and material from web purely for informative purposes.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| ప్రియ జూలూరు | - | అపర్ణ సుసర్ల |

## తొలిపలుకు

వాహిని పాఠకులకు విజయ దశమి మరియు దీపావళి శుభాకాంక్షలు. సెప్టెంబర్ 17న సిడ్నీ తెలుగు అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఎపింగ్ లెర్నింగ్ అండ్ లీజర్ సెంటర్ లో జరిగింది. ఈ సమావేశానంతరం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సిడ్నీ తెలుగు అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు!

వాహిని ప్రచురణకు సహకరించి, ఆదరించిన పాఠకులకు మా వాహిని కార్యవర్గం తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు. వాహినికి తమ రచనలను ప్రచురణ చేయటానికి పంపిన రచయితలందరికి మా కృతజ్ఞతలు. మీ ఈ వాహిని మాస పత్రికను మరింత ఆసక్తిదాయకంగా తీర్చి దిద్దడానికి మరియు నిరాటంకంగా కొనసాగించడానికి మీ సహాయ సహకారాలను ముందు ముందు కూడా అందిస్తారని ఆశిస్తున్నాము. మీ అభిప్రాయాలను కూడా మాకు పంపవలసినదిగా మనవి.

ఈ నెల మనము ఇద్దరు స్వతంత్ర యోధుల జన్మ దినాలను జరుపుకుంటున్నాము. ఒకరు మన జాతిపిత బాపూజీ ఐతే మరొకరు శాస్త్రీజీ. బాపూజీ ఉప్పు సత్యాగ్రహంతో ఆంగ్లేయుల్ని తరిమి కొడితే, శాస్త్రీజీ జై జవాన్ జై కిసాన్ అంటూ పాకిస్తాన్ సేనలను ఓడించారు. ఇలాంటి ఎందరో స్వతంత్ర యోధుల త్యాగ ఫలం నేటి మన భారత దేశం. పరులకు తమకు సాధ్యమైనంతలో సాయం చేస్తూ మనం చేసే పనులు పనులు మన పురోగతికి మన చుట్టూ ఉన్నవారి పురోగతికి తోడ్పడాలని కోరుకుంటున్నాను.

HSC విద్యార్థులు పరీక్షల కోసం ఎదురు చూస్తుంటే, మిగిలిన విద్యార్థులు తమ శలవుల కోసం ఎదురుచూస్తున్నారు. దసరా, దీపావళి పండుగ సంబరాలతో పాటు సిడ్నీ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు, కాన్బెర్రా సుమ రంగవల్లుల Floriade, కొత్త సినిమాల విడుదలతో సందడిగా మీరందరూ ఈ మాసాన్ని ఆనందోత్సాహాలతో గడపాలని కోరుకుంటున్నాము. మీ అనుభూతులని మాతో కూడా పంచుకోవాలనుకుంటే వాహిని ఈమెయిలు ద్వారా మాకు పంపవచ్చు.

ఈ సంవత్సరం పరీక్షలకు హాజరవబోతున్న మన HSC విద్యార్థినీ విద్యార్థులు అందరికీ వారు ఆశించిన ఫలితాన్ని మించిన ఫలితం కలగాలని కోరుకుంటున్నాము.

\- **మీ ప్రియ జూలూరు**

### ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: శ్రీనివాసరావు కూచి
0413 362 797


వైస్ ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణీ మోటమర్రి
0418 184 111


ట్రెసరర్: శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666


కమిటీ మెంబర్: లక్ష్మి దంతుర్తి
0425 922 259


కమిటీ మెంబర్: రమేష్ మన్నె
0401 507 409


కమిటీ మెంబర్: సుబ్బారావు ఇమ్మాన్ని
0433 604 435

### సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారథి మోటమర్రి 0430 002 130


వాహిని ఎడిటర్: ప్రియ జూలూరు 0403 110 772


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ - 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్ - రవి సీతంరాజు

### UIA మెంబర్స్

ప్రస్తుతం ఖాళీ

ప్రస్తుతం ఖాళీ

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

## అధ్యక్ష పలుకు

❖❖❖❖❖

శుభోదయం.

గౌరవ సభ్యులందరికి నమస్సుమాంజలులు.

సెప్టెంబర్ 17, 2016 వ తారీఖున, సిడ్నీ తెలుగు అసోసియేషన్ వార్షిక సర్వ సభ్య సమావేశం, Epping Community Centre లో ఆహ్లాదకరంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా, సుహృద్భావ వాతావరణంలో జరిగినది. గత కార్యవర్గం 2015-16 సంవత్సరానికి గాను నిర్వహించిన కార్యక్రమాల గురించి, శ్రీయుతులు శివశంకర్ పెద్దిభొట్ల గారు (మాజీ అధ్యక్షులు), ప్రాణ్ జూలూరు (మాజీ కార్యదర్శి) మరియు మధు సూధన రెడ్డి బైరెడ్డి (మాజీ కోశాధికారి) చక్కగా వివరించారు. సభ్యులందరూ హర్షాతిరేకతనంతో ఆమోదం తెలుపగా, కొంతమంది సభ్యులు స్వర్ణ యుగంగా కొనియాడారు.

ఆ తరువాత 2016-17 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఆ కార్యవర్గం వివరాలు:

| | |
|---|---|
| **President**<br>Mr. Sreenivasa Rao Kuchi<br>Email: president@sydneytelugu.org<br>Mobile: 0413 362 797 | **Vice President**<br>Mr. Madhusudana Reddy Byreddy<br>Email: vicepresident@sydneytelugu.org<br>Mobile: 0425 209 397 |
| **Secretary**<br>Mrs. Vani Saradhi Motamarri<br>Email: secretary@sydneytelugu.org<br>Mobile: 0418 184 111 | **Treasurer**<br>Mr. Sreeni Pillamarri<br>Email: treasurer@sydneytelugu.org<br>Mobile: 0452 025 666 |
| **Executive Committee Member**<br>Mr. Ramesh Manne<br>Email: ec1@sydneytelugu.org<br>Mobile: 0401 507 409 | **Executive Committee Member**<br>Mrs. Lakshmi Kameswari Danthurty<br>Email: ec2@sydneytelugu.org<br>Mobile: 0425 922 259 |
| **Executive Committee Member**<br>Mr. Subbarao Emmanni<br>Email: ec3@sydneytelugu.org<br>Mobile: : 0433 604 435 | |

క్రొత్త కార్యవర్గం వెనువెంటనే సమావేశమై, దీపావళి వేడుకలను నవంబర్ 5, 2016 వ తేదీన, Sri Durga devi Temple, Regents Park లోను, ఏప్రిల్ 1, 2017న ఉగాది వేడుకలు మరియు డిసెంబర్ 3, 2016 న Senior Citizens సమావేశాన్ని జరపడానికి నిర్ణయం తీసుకొనడం జరిగినది. విభేదాలను విడనాడి, కలసికట్టుగా పనిచేయాలని సహృదయంగా విజ్ఞప్తి చేస్తూ, కార్యక్రమాలను జయప్రదం చేయమని కోరుతూ,

ఇట్లు,

శ్రీనివాసరావు కూచి

President - Telugu Association Inc. Sydney

E: President@sydneytelugu.org

M: 0413 362 797


INDIAN CUISINE
blu ginger
CANBERRA
Address: 5 Genge St, Canberra ACT
Phone: (02) 6247 2228
MON - THURS
11:30am – 3:00pm
5:00pm – 10:00pm
FRI - SAT
11:30am – 3:00pm
5:00pm – 11:00pm
SUN
11:30am – 3:00pm
5:00pm – 10:00pm
Web: bluginger.com.au


Mirch Masala
INDIAN CUISINE
Sai K Annamaneni
Shop 3, 41 The Boulevarde
Strathfield, NSW 2135
tel 02 97463889
fax 02 97465889
mob 0433 143 143
web: www.mirchmasalaindian.com.au
Open for Lunch and Dinner 7 days a week
Mirch Masala Indian Cuisine Signature dishes are made to delight with every bite
We deliver to Burwood, Enfield, Homebush, Homebush West,
North Strathfield, Strathfield and Strathfield South

# సంగీతం – వాగ్గేయకారులు

*రచన : డాక్టర్ గిరిధర్ తిరుమలై*

క్రిందటి సంచికలో కీర్తనలు, కృతులు మొదలైన అంశాలను గురించే తెలుసుకున్నాము. ఈ సంచికలో ఆ కృతులు, కీర్తనలను రచించి, స్వర పరచి, గానం చేసి, ప్రచారంలోకి తీసుకువచ్చిన వాగ్గేయకారులను గురించి తెలుసుకుందాం.

కర్ణాటక సంగీతం లో వున్న రచనలను ఎందరెందరో వ్రాశారు. మరి వీ రందరిని గురించి వ్రాయడము ఎవ్వరి చేత కూడా సాధ్యం కాని పని. ఆలా వ్రాయదలచుకున్న కూడా, నారద మహాముని నుండి మొదలు పెట్టి, సామవేదం గురించి వ్రాస్తూ, తదుపరి ప్రతి ఒక్క రచయితా/కవి/వాగ్గేయ కారుణ్ణి గురించి వ్రాయవలసి వస్తుంది. మనమెంత పరిశోధన చేసినా కూడా, ఎందరెందరో గొప్ప వాగేయకారుల రచనలు మనకి అందుబాటులోకి రాలేదు.

నారద మహా ముని నాటి నుండి ఇప్పటి దాకా వున్న కాలక్రమాన్ని, త్రిమూర్తుల ముందు కాలం – త్రిమూర్తుల కాలం – త్రిమూర్తుల తదుపరి కాలం (Pre trinity - trinity - post trinity) గ విభజించుకొని మన వాగేయకారులను గురించి కొన్ని వివరాలు తెలుసుకుందాం. కొందరు సంకీర్తనలు, మరి కొందరు కృతులను, కీర్తనలను, కొందరు వర్ణాలను, మరి కొందరు తిల్లానాలను, కొందరు స్వరజతులను, మరి కొందరు జతిస్వరాలను, కొందరు జవళులను - ఇలా ఎనెన్నో రచనలను ఎందరెందరో రచించారు. ఈ నాటికి కూడా మహా పండితులు రచనలు చేస్తూనే వున్నారు. సంకీర్తనలు, కీర్తనలు మొదలైన విషయాలను గురించి మునుపటి సంచికలలో తెలుసుకున్నాము.

1767 – 1847 త్రిమూర్తుల (trinity) కాలమని చెప్పబడుతుంది. ఆ కాలంలో శ్రీ త్యాగరాజ స్వామి వారు, శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారు, శ్రీ శ్యామశాస్త్రి గారు ఎన్నెన్నో రచనలను మనకు అందించారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారు, శ్రీ పురందర దాసులవారు, శ్రీ కనకదాసులు మొదలైన వారు, త్రిమూర్తుల ముందు కాలపు వాగ్గేయకారులు / రచయితలు అని చెప్పుకోవచ్చు. 1847 నుండి ఇప్పటి దాకా అంటే త్రిమూర్తుల తదుపరి కాలంలో సుమారుగా ఒక తొంబై పైన వాగ్గేయకారుల రచనా విషయాలు పరిశోధనల ద్వారా మరియు ఎందరెందరో రచించిన






గ్రంథాల ద్వారా మనకు అందుబాటులోకి వచ్చాయి. త్రిమూర్తుల తదుపరి కాలంలో మన సమక్షంలో వున్న గొప్ప వాగేయకారులు మరెవరు కాదండోయ్, మీ అందరికి సుపరిచితులయిన శ్రీ మంగళంపల్లి బాల మురళీ కృష్ణ లాంటి మహానుభావులు. వీరిలో విశేషమైన గొప్పదనం ఏమిటంటే, ఆ కర్ణాటక సంగీతం యొక్క సంప్రదాయాన్ని మాత్రము ఏ ఒక్క రచయితా లేదా వాగ్గేయ కారుడు ఉల్లంఘించలేదు. నవ్య నూతనంగా రచనలు, ప్రయోగాలు చేసినప్పటికీ, ఆ ప్రయోగాలను కర్ణాటక సంగీత సాంప్రదాయ నియమ నిబంధనల పరిధిలో చేసి మనకందించారు.

బ్రహ్మశ్రీ సుబ్బరామ దీక్షితులవారు రచించిన "సంగీత సాంప్రదాయ ప్రదర్శిని" ( వాగేయ కార చరిత్రం) లో ఎందరెందరో వాగ్గేయకారులను గురించి, వారి శైలిని గురించి క్లుప్తంగా రచించారు. శ్రీ సర్గదేవ, శ్రీ రామమాత్య, శ్రీ వెంకట మఖిమ్, శ్రీ గోవిందమాత్య, శ్రీ పురందర దాసులు, శ్రీ రామదాసు, శ్రీ తాళ్లపాక చిన్నయ్యజయదేవ, శ్రీ మార్గ దర్శి శేషయ్యగారు, శ్రీ సహజ మహారాజ, శ్రీ శొంఠి వెంకట సుబ్బయ్య, శ్రీ రామస్వామి దీక్షితులు, శ్రీ శ్యామాశాస్త్రుల వారు, శ్రీ త్యాగరా స్వామి వారు, శ్రీ ముత్తు స్వామి దీక్షితుల వారు ఇలా ఎందరెందరో కీర్తనలు, కృతులను రచించారు.

ప్రస్తుత శతాబ్ధాలలో, అంటే 19 మరియు 20 శతాబ్దాలలో కూడా ఎందరెందరో ప్రజ్ఞావంతులైన వాగ్గేయకారులున్నారు – శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ గారు, శ్రీ లాల్గుడి జయరామన్ గారు, శ్రీ జి ఎన్ బాలసుబ్రమణ్యం గారు, శ్రీ హరికేశనల్లూరు ముత్తయ్య భాగవతార్ గారు, చిత్ర వీణ రవి కిరణ్ గారు, శ్రీ మైసూర్ మహారాజు – శ్రీ జయచామా రాజేంద్ర వడయార్, శ్రీ స్వాతి తిరుణాల్ మహారాజ గారు మరి ఇలా ఎందరెందరో.

త్రిమూర్తుల రచనలలో కనిపించే వైవిధ్యత, నిమ్నత, గ్రాంధిక పద సమ్మేళనం మరి ఏ ఇతర వాగ్గేయకారుల రచనలలో కనపడదు. వారి రచనలకి దీటుగా మరెవ్వరు రచనలు ఇప్పటి వరకు చెయ్యలేదు – బహుశా ఇక చెయ్య లేరేమో కూడా. కొందరు వాగ్గేయకారులు వర్ణముల పై , కొందరు స్వరజతులపై, మరి కొందరు జావళి పై, మరి కొందరు తిల్లనాల పై ఇలా వివిధ అంశాలపై తమ దృష్టి కేంద్రీకరించారు.

శ్రీ త్యాగరాజ స్వామి గారు మనకు కీర్తనలు, కృతులు , నామ సంకీర్తనములు, పంచ రత్న కృతులు, సంగీత నాటకాలు (Operas), నీతి బోధలు అందించారు. వీరి రచనలు తెలుగు మరియు సంస్కృత భాషలలో మనకు లభ్యమైనాయి. అలాగే శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారు స్థల పురాణాలు, నవావర్ణ కృతులు, పూజలకు సంబంధించిన విషయాలు, ఒక్కొక్క దేవతా మూర్తి గురించిన వివరాలు మొదలైన విషయాలే కాక, సంగీత ప్రపంచంలో అత్యంత నిడివిగల రచనలలో రెండవ స్థానాన్ని ఆక్రమించుకున్నరచనని మనకి అందించారు. ఇది ఒక్క కర్ణాటక సంగీతమే కాదండోయ్, ప్రపంచంలోని

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

అన్ని సంగీత సంప్రదయాలో కూడా. వీరి రచనలు సంస్కృత భాష లో మాత్రమే మనకు లభ్యమైనాయి. అలాగే శ్రీ శ్యామా శాస్త్రి గారి రచనలు తెలుగు మరియు సంస్కృత భాషలలో మనకు లభ్యమైనాయి.

శ్రీ శ్యామా శాస్త్రి గారి రచనలు చాలా వినూత్నంగా వుంటాయి. వీరి రచనలలో మనకు భాష మీద శ్యామా శాస్త్రి గారికి వున్న ఆధిపత్యం, వారి పాండిత్యం మనకు కనబడతాయి. ఆ రచనలను గురించి చెప్పాలంటే అది ఒక పెద్ద ఉద్గ్రంథమే అవుతుంది.

మన త్రిమూర్తుల రచనలను గురించి ఎందరెందరో గొప్ప వ్యాఖ్యానాలు ఇచ్చారు, ఎందరెందరో పెద్ద ఎత్తున పరిశోధనలు చేశారు. వీరి రచనలను బాగా అర్థం చేసుకున్న మరి కొందరు కొన్ని మహత్తర మైన రచనలను కూడా వ్రాసి మనకందించారు.

ఇక్కడ గమనించవలసిన ఒక చాలా ముఖ్య విషయము ఏమిటంటే ఎందరో వాగ్గేయకారులు వారి మాతృ భాష తెలుగు కాకపోయినా కూడా, తెలుగు భాషలో అతి మధురమైన రచనలు చేసి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ఒక విషయం మాత్రం తథ్యం - ఈ ప్రపంచంలో కర్ణాటక సంగీతం వున్నన్ని రోజులు తెలుగు భాషకు ఎలాంటి క్షయం ఉండదు. ఎవరి వల్ల నిలిచినా నిలవకపోయినా మన తెలుగు భాష ఈ గొప్ప సంగీత కారుల వల్ల చిరకాలం వాడుకలో నిలిచిపోతుంది.

ఇప్పటికి సెలవు.

Swagath
Biryani House

46 Station Street
Wentworthville NSW 2145
Australia
Phone: (02) 8810 6690



# వినాయక విగ్రహాలు

ఎప్పటి లానే ఏ సంవత్సరం కూడా తెలుగు అసోసియేషన్ సిడ్నీ వారు వినాయక చవితి సందర్భంగా Eco – Friendly వినాయక విగ్రహాలు తయారీ కార్యక్రమాన్ని మన ఈస్ట్ వుడ్ పబ్లిక్ స్కూల్ లో జయప్రదంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఇంచుమించు 180 విగ్రహాలను తయారుచేసుకున్నారు.











✡ ✡ ✡ ✡ ✡



తెలుగు అసోసియేషన్ సిడ్నీ
Telugu Association Inc., Sydney
Telugu Association Sydney invites you all to
Deepavali Sambaralu 2016
5th November 5pm to 10pm
Venue
Durga Temple Function Hall
21 Rose Crescent, Regents Park, NSW
Star Highlights
Nata Kireeti
Dr. Rajendra Prasad
Padutha Teeyaga Fame/
Super Singer Winner
Singer Praveen
Intl Super Star
/Malaysia Fame
Singer Parijatha
A Complete Musical, Cultural and
Entertainment evening
With Delicious DInner
Tickets
Adult/Student $25 Child(5 to 12yrs) $15
VIP $50 Family(2 Adult/2 children) $70
For Further Details & Tickets Contact
Sreenivas Rao Kuchi: 0413362797 Madhu Byreddy: 0425209397
Vani Motamarri: 0418184111 Sreeni Pillalamarri: 0452025666
www.SydneyTelugu.org
MoneyGram. 50% OFF
MoneyGram Fee
Please attend this fun filled event
to show your support to Telugu Community
TaxNET AUSTRALIA
gopal@taxnetaustralia.com.au
www.taxnetaustralia.com.au
PARADISE
BIRYANI HOUSE
WESTMEAD DOCTORS
Mirch Masala
INDIAN CUISINE
VINS
SREENIVAS KUCHI
Apex
Dental Centre
Associated Accounting Services
Tax Returns & Homeloans
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003
www.indausimmigration.com
98.5 Telugu Vani
Darbar

# సిడ్నీ తెలుగు అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు



శ్రీ సుబ్బారావు ఇమ్మన్ని, శ్రీమతి లక్ష్మి దంతుర్తి, శ్రీమతి వాణి మోటమర్రి, శ్రీ రమేష్ మన్నె, శ్రీ శ్రీని పిల్లమర్రి, శ్రీ శ్రీనివాస రావు కూచి, శ్రీ మధుసూధన రెడ్డి బైరెడ్డి మరియు శ్రీ మల్లిక్ రాచకొండ (రిటర్నింగ్ ఆఫీసర్ ఆక్టింగ్)

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

# Apex Dental Centre

Gentle, caring, quality dentistry



FREE Initial Consultation*

- ✓ General & preventative care
- ✓ Complete family care
- ✓ Cosmetic dentistry
- ✓ Gum disease and bad breath
- ✓ Crowns & Bridges
- ✓ Implants
- ✓ Full and partial dentures

** For non health fund members and no gap for health fund members.*

*We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists*

## FOUR CONVENIENT LOCATIONS

| BAULKHAM HILLS | LIVERPOOL | QUAKERS HILL | WENTWORTHVILLE |
| --- | --- | --- | --- |
| Suite 110, 10 Century Cct | Suite 4,61 Moore St | 206 Farnham Rd | 31/15-17 Lane St |
| Tel: 8850 4525 | Tel: 9602 7815 | Tel: 9626 5553 | Tel: 98964949 |

**CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL**

**www.apexdentalcentre.com.au**

# సంస్కృతం నేర్చుకుందాం

## మేఘదూతం (కాళిదాస)

*సేకరణ : నాగజ్యోతి లొల్ల*

| | |
|---|---|
| तस्य स्थित्वा कथमपि पुरः कौतुकाधानहेतोः<br>अन्तर्बाष्पश्चिरमनुचरो राजराजस्य दध्यौ ।<br>मेघालोके भवति सुखिनोऽप्यन्यथावृत्ति चेतः<br>कण्ठाश्लेषप्रणयिनि जने किं पुनर्दूरसंस्थे ॥ ३॥ | tasya sthitvā katham api puraḥ kautukādhānahetor<br>antarbāṣpaś ciram anucaro rājarājasya dadhyau /<br>meghāloke bhavati sukhino 'py anyathāvṛtti cetaḥ<br>kaṇṭhāśleṣapraṇayini jane kiṃ punar dūrasaṃsthe // 3 // |

Having stood somehow in front (of that cloud), the cause of the production of his desire, the servant of Kubera, king of the Yakṣas, his tears withheld, contemplated for a long time. The mind even of a happy person becomes disturbed at the sight of the cloud. How much more, when a person longing for the desire of an embrace, stays far away?

| Sankrit words/sentence | English Transliteration | English Translation | Telugu Translation |
|---|---|---|---|
| स्थित्वा | sthitvā | Having stood | నిలబడి |
| कथमपि | katham api | somehow | ఏదో ఒకవిధంగా |
| पुरः | puraḥ | in front | ముందు |
| तस्य | tasya | of (that cloud), | ఆ మేఘం |
| कौतुकाधानहेतोः | kautukādhānahetor | the cause of the production of his desire, | తన కోరిక ఉత్పత్తికి కారణం |
| नुचरो | anucaro | the servant | సేవకుడు |
| राजराजस्य | rājarājasya | of Kubera (God of wealth), | కుబేరుడుకి చెందిన |
| अन्तर्बाष्प | antarbāṣpaś | his tears withheld, | తన కన్నీటిని నిలిపి |
| दध्यौ | dadhyau | contemplated | ఆలోచించాడు |
| चिरम् | ciram | for a long time. | చాలా కాలం వరకు |
| चेतः | cetaḥ | The mind, | మనస్సు |
| सुखिनोपि | sukhino 'py | even of a happy person, | ఒక సంతోషంగా ఉన్న వ్యక్తిది కూడా |
| भवति | bhavati | becomes | పోతుంది |
| अन्यथावृत्ति | anyathāvṛtti | disturbed | చెదిరి |
| मेघालोके | meghāloke | at the sight of the cloud. | మబ్బు చూసి |
| किं | kiṃ | How | ఎలా |
| पुन | punar | much more, | మరి |
| जने | jane | when a person | ఒక వ్యక్తి |
| कण्ठाश्लेषप्रणयिनि | kaṇṭhāśleṣapraṇayini | longing for the desire of an embrace, | కౌగిలింత కోరికతో |
| रसंस्थे | dūrasaṃsthe | stay far way? | దూరంగా ఉండగలడు? |

TELUGU ASSOCIATION INC SYDNEY

# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## తెలుగు బడి

తెలుఁగ దేల యెన్న దేశంబు దెలుఁగేను
తెలుఁగు వల్లభుండఁ తెలుఁగొకండ
యెల్ల నృపులు గొలువ నెఱుఁగవే బాసాడి
దేశభాషలందుఁ తెలుఁగు లెస్స

\- శ్రీ కృష్ణదేవరాయ

మీ పిల్లలకు తెలుగు నేర్పించాలనుకుంటున్నారా...
మీకు ఇదే సువర్ణావకాశము ....

సిడ్నీ తెలుగు అసోసియేషన్ వారిచే నిర్వహించబడుతున్న తెలుగు బడులు ఇప్పుడు మీ అందరి సౌకర్యార్థం నాలుగు సబర్బ్స్ లో నిర్వహించబడుతున్నాయి. ఈ తెలుగు బడులలో మీ పిల్లలకు తెలుగు వ్రాయడం, చదవడం ఆసక్తిదాయకంగా నేర్పుతారు. NSW Federation of Community Language Schools వారి సూచనల అనుసారం, ఇక్కడి పిల్లలకు సులభ రీతిలో తెలుగు నేర్పడానికి వీలుగా ప్రత్యేక పాఠ్యపుస్తకములు రూపొందించి ప్రచురణ చేసారు. ఇవి పిల్లలకు క్లాసు వర్క్ మరియు హోం వర్క్ చేయడంలో ఎంతో సహకరిస్తాయి.

మరిన్ని వివరాల కొరకు ఈమెయిలు ద్వారా teluguschool@sydneytelugu.org లేదా ec@sydneytelugu.org ను సంప్రదించండి.

| | |
|---|---|
| **Darcy Road Public School**<br>98A Darcy Rd, Wentworthville NSW 2145<br>**Teacher: Sri Srinivasa Rao Kandru**<br>✉ drteluguschool@sydneytelugu.org<br>☎ **04 70 528 222** | **Eastwood Public School**<br>Rowe St, Eastwood NSW 2122<br>**Teacher: Smt. Ramani Pillalamarri**<br>✉ ewteluguschool@sydneytelugu.org<br>☎ **04 52 319 548** |
| **Holsworthy Public School**<br>36 Infantry Parade, Holsworthy NSW 2173<br>**Teacher: Smt. Kavitha Nampalli**<br>✉ hwteluguschool@sydneytelugu.org<br>☎ **04 00 848 360** | **Strathfield South Public School**<br>457 Liverpool Road, Strathfield NSW 2135<br>**Teacher: Smt. Deepti Tadimati**<br>✉ ssteluguschool@sydneytelugu.org<br>☎ **04 10 262 212** |

కృషితో నాస్తి దుర్భిక్షం!



మన మాతృభాష మన పిల్లలకు నేర్పడానికి మన వంతు కృషి మనం చేద్దాం!!!

శ్రీ మల్లిక రాచకొండ, కోఆర్డినేటర్ తెలుగు స్కూల్స్



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## అక్టోబర్ 2016

శ్రీ దుర్ముఖి నామ సంవత్సర భాద్రపద బ అమావాస్య నుండి ఆశ్లేష బ అమావాస్య వరకు

పంచాంగ కర్తలు: వేలి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & శర్మా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | శని బ అమావాస్య 10:08<br>ఉత్తర 1:58 వ 2:50 to 3:0<br>వ 12:51 to 14:27 | ● | 17 | సోమ బ పాడ్యమి 11:40<br>అశ్విని 13:51 వ 10:20 to<br>11:44 వ 22:17 to 23:42 | |
| 2 | ఆది శు పాడ్యమి 13:12<br>హస్త 5:26<br>వ 14:24 to 16:11 | ఆశ్వయుజ శు నవరాత్రి ప్రారంభం, గాంధీ జయంతి<br>Day Light saving begins NSW, ACT, VIC * | 18 | మంగళ బ విదియ 7:53<br>భరణి 10:57<br>వ 21:33 to 22:58 | |
| 3 | సోమ శు విదియ 15:29<br>చిత్త 8:18<br>వ 14:35 to 16:22 | Labour Day NSW, ACT. *Term 4 begins VIC* | 19 | బుధ బ తదియ 4:20<br>కృత్తిక 8:09<br>వ 22:31 to 23:57 | |
| 4 | మంగళ శు తదియ 18:02<br>స్వాతి 11:13<br>వ 17:30 to 19:18 | | 20 | గురు బ చవితి 1:06<br>బ పంచమి 22:17<br>రోహిణి 5:41 వ 10:51 to 12:20 | |
| 5 | బుధ శు చవితి 20:31<br>విశాఖ 14:11<br>వ 18:42 to 20:30 | | 21 | శుక్ర బ షష్ఠి 20:02<br>మృగశిర 3:49<br>వ 11:45 to 13:15 | |
| 6 | గురు శు పంచమి 22:53<br>అనూరాధ 17:15<br>వ 23:28 to 1:15 | | 22 | శని బ సప్తమి 18:32<br>ఆరుద్ర 2:28<br>వ 14:10 to 15:44 | |
| 7 | శుక్ర శు షష్ఠి పూర్తి<br>జ్యేష్ఠ 19:56<br>వర్జ్యం లేదు | | 23 | ఆది బ అష్టమి 17:52<br>పునర్వసు 1:52<br>వ 9:57 to 11:34 | |
| 8 | శని శు షష్ఠి 1:10<br>మూల 22:15<br>వ 20:30 to 22:15 | | 24 | సోమ బ నవమి 17:54<br>పుష్యమి 2:07<br>వ 15:22 to 17:02 | |
| 9 | ఆది శు సప్తమి 2:54<br>పూర్వాషాఢ పూర్తి<br>వ 8:36 to 10:20 | | 25 | మంగళ బ దశమి 18:36<br>ఆశ్లేష 2:58<br>వ 15:43 to 17:25 | |
| 10 | సోమ శు అష్టమి 3:57<br>పూర్వాషాఢ 0:08<br>వ 8:29 to 10:10 | *Term 4 begins NSW, ACT* | 26 | బుధ బ ఏకాదశి 19:56<br>మఖ 4:28<br>వ 13:11 to 14:55 | |
| 11 | మంగళ శు నవమి 4:20<br>ఉత్తరాషాఢ 1:12<br>వ 5:15 to 6:52 | విజయ దశమి | 27 | గురు బ ద్వాదశి 21:41<br>పుబ్బ 6:36<br>వ 14:31 to 16:17 | |
| 12 | బుధ శు దశమి 3:58<br>శ్రవణం 1:30<br>వ 5:26 to 7:00 | | 28 | శుక్ర బ త్రయోదశి 23:44<br>ఉత్తర 9:00<br>వ 18:20 to 20:07 | |
| 13 | గురు శు ఏకాదశి 2:43<br>ధనిష్ఠ 1:6 శతభిషం 23:50<br>వ 7:55 to 9:26 | | 29 | శని బ చతుర్దశి పూర్తి<br>హస్త 11:40<br>వ 20:39 to 22:27 | నరక చతుర్దశి |
| 14 | శుక్ర శు ద్వాదశి 0:41<br>శు త్రయోదశి 22:01 పూ భాద్ర<br>21:55 వ 5:43 to 7:12 | | 30 | ఆది బ చతుర్దశి 2:07<br>చిత్త 14:37<br>వ 20:53 to 22:41 | ● దీపావళి |
| 15 | శని శు చతుర్దశి 18:53<br>ఉత్తరాభాద్ర 19:36<br>వ 6:35 to 8:02 | | 31 | సోమ బ అమావాస్య 4:30<br>స్వాతి 17:31<br>వ 23:48 to 1:36 | కార్తీకం ప్రారంభం |
| 16 | ఆది శు పూర్ణిమ 15:25<br>రేవతి 16:48<br>వ 6:12 to 7:37 | ● | శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణే; సర్వస్యార్తి హరే దేవి నారాయణి నమోస్తుతే\|<br>సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి సమన్వితే; భయేభ్యస్త్రాహి నో దేవి దుర్గే దేవి నమోస్తు తే\|\| | | |

| Sydney | | | Melbourne | | | రాహు కాలం | |
|---|---|---|---|---|---|---|---|
| Sun | Rise | Set | Sun | Rise | Set | | |
| 1 | 5:32 | 17:57 | 1 | 5:55 | 18:24 | ఆది. | From 16:30 to 18:30 |
| 8 | 6:22 | 19:02 | 8 | 6:44 | 19:30 | సోమ. | From 07:30 to 09:30 |
| 15 | 6:13 | 19:08 | 15 | 6:34 | 19:37 | మంగళ. | From 15:00 to 16:30 |
| 22 | 6:05 | 19:14 | 22 | 6:25 | 19:44 | బుధ. | From 12:00 to 13:30 |
| 29 | 5:57 | 19:20 | 29 | 6:16 | 19:51 | గురు. | From 13:30 to 15:00 |
| | | | | | | శుక్ర. | From 10:30 to 12:00 |
| | | | | | | శని. | From 09:00 to 10:30 |

గమనిక:

అన్ని సమయములు AEDT * లో ఇవ్వబడెను
బ – బహుళ/కృష్ణ; శు – శుద్ధ;
పూ – పూర్వ; ఉ - ఉత్తర
వ – వర్జ్యం "నుండి" - "వరకు"
తిథి & నక్షత్రం "వరకు"
పూర్తి – తిథి/నక్షత్ర రాత్రి వ్యాప్తి (24 గం)

పంచాంగము దృక్ సిద్ధాంత చిత్ర పక్ష ఆయనాంశ పద్ధతిని గుణించబడినది.

Graphic designer: మల్లిక్ రాచకొండ







MoneyGram.
money transfer
Light the way
for your family this
Diwali
Send money to India
from just $3.50*
Send at:
7 ELEVEN
Good Call™
TRAVEL MONEY Oz
And anywhere you see the MoneyGram sign.
moneygram.com.au
/moneygram
@moneygramMe
*$3.50 fee applies to sends up to $100. A higher consumer fee will be charged for send amounts which exceed $100. Offer valid from August 1st 2016 to November 30th 2016. In addition to the fee, a currency exchange rate may also apply. MoneyGram also makes money from currency exchange. MoneyGram and the Globe are marks of MoneyGram. All other marks are the property of their respective owners. © 2016 MoneyGram.


New Medical Centre
WESTMEAD
DOCTORS
Now OPEN!
Shop 6, Ground Floor,
Coles Westmead
We are open 7 days!
Bulk Billing
Male and Female GPs
Psychologist
Physio
Podiatrist
Dietitian
Specialists
Ph: 9687 4000

